# బీహార్ రాష్ట్రంలోని బుద్ధ గాయ లో గల బుద్ధ విహార్ పవిత్ర క్షేత్రాన్ని కాపాడండి.

## భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా.



కలెక్టరేట్లో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం



అంబేద్కర్ విగ్రహంపై పూలమాలలు వేస్తున్న బౌద్ధ గురువులు

నిర్మల్ మార్చ్ 7 ( అమృత్ తెలంగాణ ) శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతి కి భగవాన్ గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన క్షేత్రం బుద్ధ గయను అపవిత్రం చేస్తున్నారని వినతి పత్రం అందజేశారు ముఖ్య అతిథిగా హాజరైన భంతేజి లు బుద్ధగోష్, మరియు నాగవజ్ర మాట్లాడుతూ భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర క్షేత్రం బుద్ధ గయ ఆ పవిత్ర క్షేత్రాన్ని అపవిత్రం చేస్తూ బౌద్ధేతరులు ఆక్రమించి బుద్ధుని బోధనలు, బౌద్ధ ధమ్మానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్నందులకు నిరసనగా బుద్ధగయ లో దేశ విదేశ బౌద్ధ భిక్షువులు బౌద్ధులు అంబేద్కరీయులు నిరసన కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా పవిత్ర క్షేత్రాన్ని బౌద్ధులకు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి భుజంగ రావ్ గైక్వాడ్,కోశాధికారి సేపురి సిద్దార్థ, బుద్ధవిహార్ కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకట స్వామి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, బొడ్డు లక్ష్మణ్, పాండు రంగజాదవ్ తదితరులు ఉన్నారు.

# మహిళా దినోత్సవం - స్త్రీశక్తికి నమస్సుమాంజలి



(అమృత్ తెలంగాణ) నిర్మల్ నిజాంబాద్ జిల్లాల బ్యూరో సీనియర్ రిపోర్టర్, కేఎల్ రాములు,

అమృత్ తెలంగాణ, మహిళ అంటే కేవలం ఓ వ్యక్తి మాత్రమే కాదు, ఆమె ఒక భావన, ఒక మార్గదర్శిని, ఒక సమాజ రూపశిల్పి. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. మహిళల హక్కులను, వారి విజయాలను, సమాజంలో వారి పాత్రను గౌరవించేందుకు ఈ రోజు అంకితమై ఉంది.

స్త్రీ - సమాజ మాతృశక్తి

స్త్రీ లేనిదే సృష్టి లేదు. ఆమె మాతృత్వంతో, ప్రేమతో, కరుణతో సమాజాన్ని మలచుకుంటుంది. ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు మహిళలు ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది అయ్యారు. విద్య, వ్యాపారం, క్రీడలు, రాజకీయం, సైన్యం, అంతరిక్ష పరిశోధన వంటి అనేక రంగాలలో స్త్రీలు విశేష విజయాలను సాధిస్తూ, సమాజ అభివృద్ధికి తమ ముద్ర వేసుకుంటున్నారు.

మహిళా విజయగాథలు

1. రాణి లక్ష్మీబాయి – బ్రిటిష్ కాలంలో ధైర్యసాహసాలతో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరనారి.

2. సరోజినీ నాయుడు – స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యమైన నైటింగేల్ ఆఫ్ ఇండియా.

3. కల్పనా చావ్లా – అంతరిక్షంలో భారతదేశ గర్వంగా నిలిచిన తొలి మహిళా వ్యోమగామి.

4. మెరీ కోమ్ – బాక్సింగ్‌లో భారతదేశాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన మహిళ.

5. కిరణ్ బేడీ – భారతదేశపు తొలి మహిళా ఐపీఎస్ అధికారి,

పోలీసు వ్యవస్థలో మార్పుల నూతన దారి చూపిన నాయకురాలు.

6. ఇందిరా గాంధీ – భారతదేశపు మొదటి మహిళా ప్రధాన మంత్రి, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.

7. మాలాల యూసుఫ్ జాయ్ – బాలికల విద్య కోసం పోరాడిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత.

ప్రస్తుత కాలంలో మహిళా శక్తి

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. సైన్యు, టెక్నాలజీ, వ్యాపారం, సినిమాలు, క్రీడలు, పార్లమెంట్ ఇలా ప్రతీ చోటా మహిళల ప్రభావం పెరిగింది. అయితే ఇంకా సమానత్వం సాధించాల్సిన దశలు ఉన్నాయి.

మహిళా దినోత్సవం అవసరమెందుకు?

1. మహిళల హక్కులను గుర్తించడానికి – నేటికీ కొంతమంది మహిళలు అనేక అన్యాయాలకు గురవుతున్నారు. వారి హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు ఈ రోజు ఉపయోగపడుతుంది.

2. సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు – ఉద్యోగ, విద్య, ఆరోగ్య రంగాల్లో సమాన అవకాశాలను అందించేందుకు ఈ రోజును వినియోగించుకోవచ్చు.

3. మహిళా విజయాలను ప్రశంసించేందుకు – సమాజానికి విశేష సేవలు అందించిన మహిళల కృషిని గుర్తించి, వారిని ప్రోత్సహించాలి.

4. లింగ వివక్షను తగ్గించేందుకు – కొన్ని సంస్కృతుల్లో ఇప్పటికీ లింగ వివక్ష ఉంది. దీన్ని నిర్మూలించేందుకు అవగాహన అవసరం.

మహిళల భవిష్యత్తు – అందరం కలిసి చేయాల్సిన కర్తవ్యాలు

విద్యకు ప్రాధాన్యం – బాలికలకు ఉన్నత విద్యను అందించాలి.

ఆర్థిక స్వాతంత్ర్యం – మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలి.

ఆత్మరక్షణ – మహిళలు స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలి.

న్యాయ పరిరక్షణ – మహిళా హక్కులకు సంబంధించిన చట్టాలు మరింత కఠినంగా ఉండాలి.

మహిళా దినోత్సవం ఒక్క రోజుకే పరిమితం కాదు, ఇది ప్రతి రోజు జరుపుకోవాల్సిన అంశం. స్త్రీలను గౌరవించడం, ప్రోత్సహించడం, సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత. "స్త్రీ కి గౌరవం ఇస్తే, సమాజం మెరుగవుతుంది" అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ ప్రత్యేక రోజున, ప్రతీ మహిళా శక్తికి, ఆమె కలలకి, సాధనకి అభినందనలు.

# విష ప్రభవానికి కోళ్లు మృతి..

## బాధిత రైతుకు అండగా ఉంటాలి

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





బాధిత రైతును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 7 బైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పుణేందర్ అనే రైతుకు చెందిన రెండు వేల కోళ్లు విష ప్రభావానికి మృతి చెందడంతో శుక్రవారం బాధిత రైతును ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనపై ఆరా తీసి, అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వపరంగా, ఏదైనా సంక్షేమ పథకాల ద్వారా సహాయాన్ని అందేటట్లు చూస్తానన్నారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, పూర్తిస్థాయిలో విచారణ సంబంధిత అధికారులు చేపట్టాలన్నారు. ఆయన వెంట నాయకులు సొలంకీ భీంరావ్, పండిత్ రావ్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎం. పి. టి. సి. అశోక్, నాయకులు భూమారెడ్డి, సంజీవ్ రావ్, రామరావ్, దుబాయ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సండే ఏమ్మెల్యే నుంచి మంత్లీ ఏమ్మెల్యే....

## నిర్మల్ అభివృద్ధి నిరోధకుడుగా మారిన ఏమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి....మాజీ మంత్రి అల్లోల.

నిర్మల్ జిల్లా మార్చ్7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండకుండా సండే మండే నుంచి మంత్లీ(నెలసరి) ఏ మ్మెల్యే గా మారి ,గెలిచి 15 నెలలు అవుతున్నా నిర్మల్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా సాధించకుండా, నేను మంత్రిగా నిర్మల్ అభివృద్ధి కోసం సాధించిన పనులను కమీషన్ మరియు ఇతర కారణాల కోసం ఏమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రాంతముకు చెందిన వారు కాదు కాబట్టి అభివృద్ధి పనులను అడ్డుకుంటూ నిర్మల్ అభివృద్ధి నిరోధకుడుగా మారిన నిర్మల్ ఏమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అని మాజీ మంత్రి వర్యులు ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అలాగే మార్చ్ 10 రోజున పాం ఆయిల్ రైతులతో నిర్మల్ ఆర్డీవో ఆఫీసు ముందర ధర్నా కార్యక్రమము ఉంటుంది కావున అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి గారితో పాటు నిర్మల్ జిల్లా జడ్పీటీసీ ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్,డీసీఎంస్ డైరెక్టర్ అయిర నారాయణ రెడ్డి,FSCS చైర్మన్ ధర్మాజీ రాజేందర్,PACS చైర్మన్ రమణారెడ్డి, మేడారం ప్రదీప్ మాజీ కౌన్సిలర్, మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ, పాతని భూమేష్ వైస్ ఎంపీపీ, ముడుసు సత్యనారాయణ SC సెల్, మాజీ సర్పంచ్ వినోద్,నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుధాకర్ పాకాల రాంచేందర్,ఇస్మాయిల్ , రామయ్య మాజీ జడ్పీటీసీ, గంగారాం, రవి, గజేందర్ వంశీ, సతీషరెడ్డి, రిటేష్ చారి,మరియు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న ఐక్య రెడ్డి

# మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా కానిస్టేబులను సన్మానించిన ఎస్ఐ సాయికిరణ్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 7అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్లో రేపటి అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ మమత, విజయలక్ష్మి, షహన భాను మరియు వినితలను నర్సాపూర్ జి ఎస్ ఐ సాయి కిరణ్, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సాయన్న, వసంత్ మరియు కానిస్టేబుల్ మహేందర్, సంతోష్, కృష్ణ, మోహన్ మరియు షాహిద్ లు పాల్గొన్నారు.




మహిళా కానిస్టేబులను సన్మానిస్తున్న ఎస్ఐ సాయికిరణ్

# బాధితులను పరామర్శించిన భోస్లే నారాయణ్ రావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా మార్చి 7 అమృత తెలంగాణ హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో తానూర్ మండలం లోని ఝరి బి అసం వర్ మాధవ్ రావు గారు మరియు వారి కుటుంబ సభ్యులు బొథ్ నుండి కారులో తిరుగు ప్రయాణం లో బోత్ సమీపంలో అదుపుతప్పి కారు బోల్తాపడడం జరిగింది మాదురావు గారికి మరియు వారి సతీమణి అస్సాం సుజాత గారికి తీవ్ర గాయాలు అవ్వడం వల్ల ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బోస్లే నారాయణరావు పటేల్ గారికి తెలియడంతో హుటాహుటిన హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. మరియు కుటుంబ సభ్యులకు అని మరియు వైద్య శిబంధితో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉంటే నాకు సంప్రదించాలని వీరికి మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలని వారికి కోరేరు



# జనరిక్ మందుల దుకాణాలను సద్వినియోగం చేసుకోండి..

జన్నారం :అమృత్ తెలంగాణ: జనరిక్ మందుల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచుతున్నామని జనరిక్ మందుల దుకాణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. జనరిక్ ఔషధాలు సంపూర్ణ మార్గదర్శి అనే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం జన్నారంలో ఏర్పాటు చేసిన జన ఔషధీ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనరిక్ మందులు మంచి నాణ్యతతో తక్కువ ధరకు లభిస్తాయని వెల్లడించారు. ప్రజలు కూడా జనరిక్ మందులను వినియోగించేలా అవగాహన పెంచుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ మందుల కేంద్రాన్ని అనిల్ ఫార్మసిస్ట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. మంచిర్యాల జిల్లాలో జన్నారం బెల్లంపల్లి మంచిర్యాలలో ఈ కేంద్రాలు మూడు మాత్రమే ఉన్నాయి అన్నారు. జనరిక్ ఔషధాలు ఆరోగ్య సంరక్షణలో దేశంలో గాని ప్రపంచంలో గాని ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఇవి భద్రమైన సమర్థవంతమైన తక్కువ ఖర్చుతో లభించే బ్రాండెడ్ ఔషధాల ప్రత్యామ్యంగా అందుబాటులో ఉంటాయన్నారు. జనరల్ మెడిసిన్ అనేది ఒక బ్రాండెడ్ ఔషధంతో సమానమైనదిగా ఉంటుందన్నారు. కానీ తక్కువ ధరకే ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. బ్రాండెడ్ ఔషధం లాగే ప్రయోజనాలు అందిస్తుందన్నారు. మోతాదు టాబ్లెట్ క్యాప్సిల్ ఇంజక్షన్ సిరప్ రూపంలో ఉంటుంది జనరిక్ ఔషధాల మంజూరు కోసము ప్రభుత్వ సంస్థల సహకారంతో ఇవి నడుస్తున్నవన్నారు. వీటికి బ్రాండెడ్ కంపెనీ వల్లి ప్రకటనలు అవసరం లేవుఅన్నారు. జనరిక్ ఔషధాల ధర 80 నుంచి 90% వరకు తక్కువగా ఉంటుందన్నారు. ప్రధానంగా ఆ ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో జెనరిక్ ఔషధం ముఖ్యపాత్ర పోషిస్తుంధన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీ

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత బ్యాంకు లావాదేవీలు పంచ సూత్రాలు పాటించే విధానంపై అవగాహన కల్పించిన కౌట బి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ మండలంలోని కౌటా బి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవరణంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ఐకెపి ఎపిఎం మాధవ్ బోథ్ ఎమ్మెస్ అధ్యక్షురాలు ప్రమీల అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా సంఘాల లీడర్లకు సంఘంలోని సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత బ్యాంక్ లావాదేవీలు పంచ సూత్రాలు పుస్తక నిర్వహణ సమావేశాల వల్లే కలిగే లాభాలు. ధవాలి పుట్టగొడుగుల ఇటుక వస్తున్న సైతం నేరాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో జనాభాలు ఓటర్లు సగభాగమైనటువంటి మహిళా సోదరీమణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలను నైపుణ్యాన్ని ఉపయోగించి ప్రతి పథకాన్ని సద్వినం చేసి మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా పురుషులతో సమానంగా పోటీ పడాలని అప్పుడే మహిళలు నిజమైన సాధికార సాధించిన వారు అవుతారని అన్నారు.. ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలు బ్యాంకు లావాదేవీలు పంచ సూత్రాలు పై పూర్తి అవగాహన అలవర్చుకోవాలని ఈ పై పద్ధతుల పాటించడం వల్ల ఏ ఒక్క సభ్యురాలు కూడా ఎవరి చేతిలో మోసపోకుండా ఉండాలంటే ప్రతి సభ్యురాలు బ్యాంకులో జరిగే లాభాలు ళ్ళ ఎవరి డబ్బులు వారి స్వయంగా బ్యాంకులో వేయడం తీయడం నేర్చుకోవాలని అప్పుడే మీరు మూడో వ్యక్తి చేతిలో మోసపోకుండా మీ డబ్బును మీరు కాపాడుకోవచ్చు అని అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఓటిపి నంబర్ చెప్పండి మీకు డబ్బులు వస్తున్నాయి లేకపోతే మీకు లక్కీ డ్రాలో డబ్బులు పడతాయి అని ఎవరైనా ఫోన్ చేస్తే ఎవరికి కూడా ఓటిపి ఇవ్వవద్దని ఓటిపి చెప్తే మీ అకౌంట్ లో ఉన్న డబ్బులన్నీ గల్లంతా అవుతాయని అన్నారు. బోథ్ ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ ప్రతి మహిళ తమలో ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో మహిళలు ముందుకు దూసుకెళ్లాలని మహిళలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఎస్బిఐ అటల్ పెన్షన్ యోజన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బ్యాంకు రుణాలపై ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తు మరణించిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. మనిషి బ్రతకడానికి గుండె ఎంత అవసరమో ఒక ఒక స్వయం సహాయక సంఘం మంచి సంఘంగా గుర్తింపు పొందాలంటే కచ్చితంగా సంఘానికి పంచ సూత్రాలు పాటించాలని అప్పుడే ఆ సంఘానికి మంచి సంఘంగా గుర్తింపు వస్తుందని అన్నారు. బ్యాంకు నుంచి తీసుకుంటున్న లక్షల రూపాయల రుణాలను మహిళలను ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కోసం వేచించి మరింత లక్ష అధికారులు కావాలని కోరారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ పొదుపుని ఆలవర్చుకోలేని మహిళలను భవిష్యత్తు లేదని ప్రతి మహిళ సంఘములో చేరాలని సంఘంలో చేరిన ప్రతి మహిళలకు రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉన్నదని గ్రామంలో ఒక మహిళా కూడా సంఘంలో లేకుండా బయట ఉండరాదని బయట ఉన్న వారిని ప్రతి ఒక్కరిని సంఘంలో సభ్యురాలుగా చేర్చాలని మహిళలని కోరారు. ప్రస్తుతము 15 సంవత్సరాలు ఉన్న యువతులతో కూడా కొత్త సంఘాలు ఏర్పాటు చేయొచ్చని ప్రభుత్వము సంఘాలలో చేరడానికి 15 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వరకు సడలింపు ఇచ్చిందని అన్నారు సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు ఆర్థిక భద్రత ప్రభుత్వం కల్పించిందని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఆర్థిక నేరాల నుంచి మనం బయటపడాలంటే ఎవరిని నమ్మకుండా మన సంఘానికి సంబంధించిన లావాదేవీలు మనమే సక్రమంగా చేసుకుంటే ఇతని చేతిలో మోసపోకుండా ఉంటామని అన్నారు. ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలు తమ పిల్లలకు మంచి విద్యను అందించి భావితరాలకు ఉపయోగపడే విధంగా వారికి తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వం మహిళలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించమని రాబోయే రోజులలో అసెంబ్లీలో పార్లమెంట్లో కూడా మహిళలకు సముచితమైన స్థానం కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ని అన్నారు. ఒక కుటుంబ బాగుపడాలన్న పిల్లలు బాగుపడాలన్న ఆ కుటుంబంలో ఉ న్న మహిళే ఆ కుటుంబానికి ఒక దీక్షిత్ గా ఆదర్శంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు స్వయం సహాయక సంఘంల సభ్యులు వివో ఏలు రాజ్ కుమార్ కళావతి జ్యోతి బ్యాంక్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పల్లెకి సేవలో పాల్గొన్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



పల్లకి సేవలో పాల్గొన్న శాసనసభ్యులు పాయల్ శంకర్



: పాల్గొన్న మహిళలు

అమృత్ తెలంగాణ బేల న్యూస్ : బేల మండలం సాంగిడి లో నిర్వహిస్తున్న శ్రీ సంత్ తుకడోజీ మహారాజ్ 56వ పుణ్యతిథి, మోతిజీ మహారాజ్ 27వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సప్తహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. అంతకుముందు పుల్లకి సేవలో ఎమ్మెల్యే పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న గ్రామస్తులను అభినందించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు ప్రవీణ్ మురలీధర్ . దత్త

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంగోదాంవద్ద భద్రత సిబ్బందినిరంతరంమెరుగైన భద్రతను నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలనితెలిపారు. సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి పార్టీల ప్రతినిధులు గాజుల రవికుమార్, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, మహమ్మద్ నయీమ్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే పాయల శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ పక్కన కమిషనర్




సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ ఉద్యోగులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ అధికారులకు అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు శుక్రవారం మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు పురపాలక సంఘ అధికారులు ఇష్టం వచ్చినట్లు డోర్ నెంబర్లు ఇవ్వడం వల్ల ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన అన్నారు ఒక్కో ఇంటికి 10 నుంచి11డోర్ నెంబర్లు కూడా ఇస్తున్నారు ఒక్కసారి డోర్ నెంబర్లు ఇచ్చిన తర్వాత వాటిని తొలగించడం కూడా కష్టమవుతుంది అక్రమంగా డోర్ నెంబర్లు ఇస్తే సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు వదిలిపెట్టమని అనే హెచ్చరించారు ఇంటి నిర్మాణ అనుమతుల్లో సైతం అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని అవసరమైన అన్ని పేపర్లు ఉంటే వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు వేసవికాలం వస్తున్న నేపథ్యంలో పట్టణంలో మంచినీటి సమస్య ఎక్కడెక్కడ ఉందో గుర్తించి వాటిని పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు పట్టణ అభివృద్ధిలో వార్డు అధికారులు దృష్టి సారించాలి అని అన్నారు ప్రధానంగా ఏ వార్డులో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురైన అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆ వార్డు అధికారులదే బాధ్యత అని ఆయన అన్నారు.

## మున్సిపాలిటీలలో నిర్ణిత గడువులోగా అన్ని రకాల పన్నులను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్య, వ్యాపార, ఆస్తి, తదితర పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలను వసూలు చేయాలన్నారు. ఎక్కువగా అద్దె బకాయిలు పేరుకపోయిన దుకాణాలను సీజ్ చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సహా అధికారులందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పన్నుల వసూలు తీరును పర్యవేక్షించాలి సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పాఠశాలల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మౌలిక సదుపాయాల కల్పనా మరమ్మత్తుల కొరకు విడుదలైన నిధుల ద్వారా ఆయా పాఠశాలల్లో అవసరమగు మరుగుదొడ్లు, వంట గదులు, ఫ్లోరింగ్, నీటి ట్యాంకులు, బోర్డులు, ప్రహరీ గోడ గేట్ల గ్రీల్స్,పత్రిక ప్రకటన మార్చి 07, 2025, నిర్మల్నిర్మల మున్సిపాలిటీలలో నిర్ణిత గడువులోగా అన్ని రకాల పన్నులను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్య, వ్యాపార, ఆస్తి, తదితర పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలను వసూలు చేయాలన్నారు. ఎక్కువగా అద్దె బకాయిలు పేరుకపోయిన దుకాణాలను సీజ్ చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సహా అధికారులందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పన్నుల వసూలు తీరును పర్యవేక్షించాలి సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పాఠశాలల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మౌలిక సదుపాయాల కల్పనా మరమ్మత్తుల కొరకు విడుదలైన నిధుల ద్వారా ఆయా పాఠశాలల్లో అవసరమగు మరుగుదొడ్లు, వంట గదులు, ఫ్లోరింగ్, నీటి ట్యాంకులు, బోర్డులు, ప్రహరీ గోడ గేట్ల గ్రీల్స్, తదితర మరమస్తులను పూర్తి చేయాలన్నారు. నిధులను వృధా చేయకుండా అవసరమైన మేరకు పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తదితర మరమస్తులను పూర్తి చేయాలన్నారు. నిధులను వృధా చేయకుండా అవసరమైన మేరకు పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మండలం కెజిబివి విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల స్క్రీనింగ్ పరీక్షలు, మధ్యహ్నం భోజనం ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకొని , వంటగదిని పరిశీలించి అన్నం రుచి చూశారు.





అమృత్ తెలంగాణ ఇంద్రవెల్లి మండల్ న్యూస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంద్రవెల్లి మండలం kgbv విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను దగ్గరుండి పరిశీలించి, ఈ రోజు మర్చి 7 వ తేదీ నుండి ఏప్రిల్ 20 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్క్రినింగ్ టెస్ట్ ను మొదటిరోజు ఇంద్రవెల్లి మండలం లోని కేజీబీవీ లో ప్రారంభించడం జరిగిందనీ, rbsk టీమ్ ద్వారాపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ స్క్రీనింగ్ లో 45 రకాల పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ టెస్ట్ ల వల్ల వారి నేర్పు, ఆరోగ్యం, మానసిక పరిస్థితులను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆన్నారు. ప్రతీ గురువారం విద్యార్థులకు ఇచ్చే ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇచ్చారా లేదా అని అడిగి తెలుసుకొని, wifs యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల పిల్లలకు పింక్ కలర్ మాత్రలు, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు బ్లూ కలర్ మాత్రలు ప్రతీ గురువారం మధ్యహ్నం భోజనం అనంతరం అందించాలని ఆన్నారు.ఎండాకాలం దృష్ట్యా ఆశ వర్కర్స్ORS ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని ఆన్నారు.అనంతరం మధ్యాహ్నం భోజనం తయారీ తీరును పరిశీలించి అన్నం రుచి ఎలా ఉందో తిని చూశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం, పాలు, స్టోర్ రూమ్ లో ఉన్న సరకులను, వంట గది ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని,ఇంకావారం, పది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని ,అందుకు బాగా చదువుకోవాలని విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, పది లో మంచి ఉత్తీర్ణత సాధించి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ యువరాజ్ ,mro, mpdo ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ గృహం: ఎమ్మెల్యే

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: అర్హులైన ప్రతీ ఒక్కరికి నిలువ నీడ కల్పించడం మే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ విభాగం లో ఎంపిక పాతరెడ్డిగూడెం లో ఆయన శుక్రవారం గృహ నిర్మాణాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చటానికి ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, హౌసింగ్ డీఈఈ సుబ్రహ్మణ్యం పలు శాఖల అధికారులు కాంగ్రెస్ మండల నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 100% పన్నులను వసూలుచేయాలి: ఎంపీడీఓ



జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల నుండి 100% పన్నులను వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను స్థానిక ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎంపీఓ జలంధర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ప్రజలకు ఎల్ఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామా లలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలవారు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేతన్నల కోసం టెక్స్టైల్ పార్క్ నిర్మించండి

- ఆరోగ్య బీమా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీలను త్వరలో అమలు చేస్తాం.. మంత్రి ప్రకటన.
- చేనేతలకు మిని చేనేత క్లస్టర్ సాధించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు.
- ముడి సరుకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించి చేనేతలను ఆదుకోండి.
- మంగళగిరి తరహా "వీవర్స్‌శాల" ఏర్పాటు చేయండి అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

కోవూరు అమృత్ తెలంగాణ:మార్చ్ 7. శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీ సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సుప్రసిద్ధ పాటూరు జరీ చీరలు తయారఅయ్యే కోవూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడం భగవత్ సంకల్పం అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గతంలో సంగీత స్వరాలలా వినిపించే మగ్గాల చప్పుళ్ళు గత ప్రభుత్వ నిర్వాకాలతో మోగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక నేతన్నలలో మళ్ళీ ఆశలు చిగురించాయని మంత్రి లోకేష్ మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం చేపట్టిన విన్నూత్న పథకాలు రాష్ట వ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలోని పాటూరు పరిసర గ్రామాలలో పద్మశాలి, దేవాంగ, కైకాల, తొగట లాంటి 9 ఉప కులాల వారు 40 వేల వరకు వున్నారని చేనేత వృత్తి పై ఆధారపడి జీవనం సాగించే నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 76 లక్షలతో మంజూరైన మిని క్లస్టర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను 20 లక్షలు విడుదల అయ్యాయన్నారు. అందుకు సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేతన్నలను ఆర్థికంగా ఆదుకునే చేనేత సహకార సొసైటీలు రాష్ట వ్యాప్తంగా 45 ఏర్పాటు కాగా కోవూరు నియోజకవర్గంలో 3 వున్నాయని వారికి ముడి సరకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. చేనేత రంగంలో అత్యాధునిక డిజైన్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞ్యానాన్ని అభివృద్ధి చేసి కోవూరు ప్రాంతంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



చేనేత కార్మికుల ప్రయోజనార్థం నిర్మించ తలపెట్టిన చేనేతభవనానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురై వుందని దాన్ని అక్రమార్కుల చెర నుంచి విడిపించి కోవూరు నియోజకవర్గంలో చేనేత భవనం నిర్మించాలని ఆమె అభ్యర్ధించారు. ఆరోగ్య భీమాతో పాటు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో అడిగిన ప్రశ్నకు రాష్ట చేనేత శాఖా మంత్రి సవిత సమాధానమిస్తూ హామీలకు సంబంధించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్ హెచ్ డి సి ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు 50 సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సదుపాయం కలిపించినట్టు వివరించారు.

## పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు

ఆలమూరు :అమృత్ తెలంగాణ: మార్చ్ 7. పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, టిడిపి సీనియర్ నేత చుండ్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోదుకూరులో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గ్రామంలో యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను



అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంబాబు, జి.మహేష్, ఎం.ప్రకాష్, డి.మురళి, సత్తిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై కన్నేసిన జిల్లా పోలీస్.

జాడలేని కింగ్ పిన్ ఆచూకీ.
బుక్కీలను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు.
కింగ్ పిన్ తో పాటు మరో 10 పై కేసునమోదు.
ఆందోళన లో క్రికెట్ బెట్టింగ్ ముఠా.
ఐ పి ఎల్ మ్యాచ్ సందర్భంగా పోలీస్ క్షేత్ర స్థాయి నుండి నిఘా.

సింగరాయకొండ అమృత్ తెలంగాణ: మార్చ్ 7.

ప్రకాశం జిల్లా కోస్తా తీర ప్రాంతంలో, గ్రామీణ యువత బలహీనతలని సొమ్ము చేసుకుంటూ కుటుంబాలను ఛిద్రం చేస్తున్న సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై పోలేసుకు కన్నెర్ర చేశారు. బెట్టింగ్ ముఠా వెనుక అధికార, రాజకీయ పార్టీ నేతల ,పోలీస్ అధికారుల అండదండల తో బెట్టింగ్ ముఠా తమ దందాల తో పెద కుటుంబాలు కుదేలవితున్నాయి. కొంత కాలంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో నమోదయిన ఆత్మహత్య సంఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామానికి చెందిన ఒకటుంబం తమ కుటుంబ సభ్యుడు క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలాయి అప్పుల పాలై పెద్ద మొత్తం లో డబ్బు పోగొట్టుకుని కనపడకుండా పోయినా సంఘటన గురించి జిల్లా ఎస్పీ దామోదర్ దృష్టికి తీసుకుపోయారు. మా కుటుంబం తరహాలో మరే కుటుంబం క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం పోలీస్ లలో కదలిక మొదలయింది. పోలీస్ ల లో వచ్చిన కదలిక పర్యవసానంగా దశాబ్ద కాలంగా సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ పై జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో ఆయన స్వీయ పర్యవేక్షణలో సింగరాయకొండ, జరుగుమల్లి ఎస్సై లు సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యంలో సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకటరావు అతని అనుచరుల పై నిఘా పెట్టి అందుబాటు ఉన్న పదిమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ ముఠా పై నిఘా పెట్టిన పోలీస్ లు మసనం అనుచరులు, చోటా మోటా బుకీల ను తమదైన పద్ధతిలో విచారించి కింగ్ పిన్ ఆచూకీ కోసం వారం రోజుల పైగా విచారించారు. పోలీస్ అదుపులో ఉన్న క్రికెట్ బెట్టింగ్ ముఠా సమాచారం తో వారి వారి మద్దతు దారులైన రాజకీయ నాయకులు పార్టీల సహకారం తో పోలీస్ ఉన్నత అధికారుల పై వత్తిడులు తెచ్చినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పై స్థాయిలో ఏమీ



జరిగినా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో మాత్రం అధికారులు జిల్లా అధికారుల ఆదేశాలతో సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యం లో ఎస్సై క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకట్రావు తో పాటు మరో పదిమంది పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గతం లో ఎన్నడూ లేని విధంగా పోలీస్ రికార్డు లో క్రైమ్ నంబర్ 46/2025 తో కేసు నమోదైంది. ఈ కేసు లో మసనం వెంకట్రావు తో పాటు పిగిలి శివ క్రిష్ణ, కిలారి రామకృష్ణ, రావి రామారావు,మసనం వెంకటేశ్వర్లు,మసనం శింగయ్య, కరీం,మస్తాన్, నిస్సార్, సుబ్బారెడ్డి, నక్కా రమేష్ ల పై చేసి చట్టప్రకారం పోలీస్ లు చర్యలు చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ముద్దయిలుగా ఉన్న వారు త్వరలో జరగ బోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఎక్కడా బెట్టింగ్ కి పాలపడకూడదని, దానికి భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ లు హెచ్చరించారు.

చట్ట పరిదిలో ముద్దాయిలను విడిచి పెట్టారు. వీరి తోపాటు ఉన్న మరి కొందరి కోసం పోలీస్ లు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఎక్కడ క్రికెట్ బెట్టింగ్ ముఠా కదలికలు బెట్టింగ్ సమాచారం తెలిస్తే పోలీస్ కి తెలియ జేయ్యాలని పోలీస్ లు పిలుపు ఇచ్చారు. పోలీస్ చర్యలతో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. ఇంత కాలానికి సింగరాయకొండ పోలీస్ లు క్రికెట్ బెట్టింగ్ కింగ్ పిన్ తోపాటు ఆ ముఠా పై క్రిమినల్ కేసు నమోదు చేయడం పై సర్వత్ర చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్

ఒంగోలు :అమృత్ తెలంగాణ: మార్చ్ 7. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్ రూపొందిస్తామని డిసిసి అధ్యక్షులు షేక్ సైదా వెల్లడించారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆమోదం మేరకు జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపరిష్కారంకోసం నిరంతర పోరాటంచేయాలనికొత్త మండల,పట్టణ అధ్యక్షులను కోరారు.

## కయాదు సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా?



సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది 1600 కోట్లు దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పొడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. ఛావా ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!

ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృధ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా



నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

## భర్తతో విడిపోవడం ఏ స్త్రీకి అయినా బాధాకరం: నిహారిక

నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది.

నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది. ప్రస్తుతం నిహారిక తన కెరీర్‌పై దృష్టి సారించింది. నిర్మాతగా, నటిగా జోడు గుర్రాల ప్రయాణాన్ని అద్భుతంగా సాగిస్తోంది. తాజా ఇంటర్వ్యూలో విడాకులతో తన కలత గురించి మాట్లాడింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ స్త్రీకైనా బాధాకరమైన అనుభవం అని నిహారిక అంగీకరించింది. విడాకుల గురించి ఆలోచిస్తూ ఎవరూ పెళ్లి బంధంలోకి ప్రవేశించరు. కానీ కొన్నిసార్లు పరిణామాలు వేరుగా ఉ



ంటాయి. కొన్ని అదుపు తప్పుతాయి. కష్టమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది ని తెలిపింది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉంది. నిహారిక బాధాకరమైన ఘటన నుంచి బయటపడి పూర్తిగా సినిమా కెరీర్ పై దృష్టి సారించారు. ఇటీవలకమిటీ కుర్రోళ్ళు సినిమాను నిర్మించింది. తమిళ చిత్రంమద్రాస్కారన్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం అందుకోలేదు. వాట్ ది ఫిష్ లో గ్లామరస్ పాత్రతో నిహారిక మెరిపించనుంది.




## దిల్‌రూబా హీరోయిన్.. ఆ గొడవేంటి?



సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. తాజాగా కిరణ్ అబ్బవరం, రుక్సర్ ధిల్లాన్ నటించిన దిల్‌రూబా మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ అలాంటి పరిస్థితే నెలకొంది. ఈ ఈవెంట్‌లో హీరోహీరోయిన్లు, ఇతర తారాగణం పాల్గొనగా, మీడియా ఫోటోగ్రాఫర్స్, హీరోయిన్ రుక్సర్ ధిల్లాన్ మధ్య చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు చర్చనీయాంశమైంది. మీడియా ఫోటోగ్రాఫర్లు ఆమెను ప్రత్యేకంగా కూర్చొని పోజ్ ఇవ్వమని కోరగా, ఆమె అసౌకర్యంగా ఫీలవుతూ కొంత అసహనంగా స్పందించిందట. సాధారణంగా సినిమా ప్రమోషన్ కోసం నటీనటులు ఫోటోషూట్లను సహజంగానే తీసుకుంటారు. కానీ ఈ ఈవెంట్‌లో రుక్సర్ ధిల్లాన్ ఫోటోగ్రాఫర్స్‌కు అనుకోని షాక్ ఇచ్చినట్టు కనిపిస్తోంది. ఆమె ఫోటోలు క్లిక్ చేయడంపై అసంతృప్తిగా స్పందించడంతో, అక్కడున్న మీడియా వ్యక్తులు కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిజానికి ఇలాంటి సంఘటనలు తరచుగా జరగవు. కానీ ఈసారి మీడియా ఫోటోగ్రాఫర్స్‌తో హీరోయిన్ మూడ్ కుదురుకోవడం లేదని స్పష్టంగా కనిపించింది. ఆమె అభ్యంతరం వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, మహిళలు ఇలాంటి అసౌకర్యానికి లోనైతే ఎలా ఉంటుందనే ప్రశ్నను కూడా ప్రెస్ మీట్‌లో లేవనెత్తడం చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మరో కోణం కూడా తెరపైకి వచ్చింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com